## రైలులో స్నేహితులు చెప్పుకున్న అనుభవాలు వారి అసలురూపాన్ని ఎలా బైటపెట్టాయి?

# రైలు ప్రయాణం

### పాటిల్ రవీంద్రనాథ్ రెడ్డి కథ

రైలు శబ్దం తప్ప ఆ కంపార్ట్‌మెంట్‌లో మరే శబ్దం లేదుఫ

కిటికీ పక్కన ఎదురెదురుగా కూర్చుని ఇద్దరు సీరియస్‌గా పేకాడుతున్నారు! వాళ్ళ పక్కగా ఒక వైపు ఇద్దరు మగాళ్ళు, మరోవైపు ఒకామె! ఆ ఇద్దరు మగాళ్ళలో ఒకతను జగదీష్ఫ జగదీష్‌కి బోర్‌గా వుంది క్లైమేట్! పేకాట ముగియటంతో ఆ ఇద్దరు తలెత్తి చూశారు. అదే అదునుగా మాట్లాడాడు జగదీష్ఫ

"ఫ్రెండ్స్! క్లైమేట్ బోరుగా వుంది! ఏవైనా కబుర్లు చెప్పండి"! అందరూ ఒక్కసారి జగదీష్ వైపు చూశారు.

"బైదిబై! మై నేమ్ ఈజ్ జగదీష్!"

"అయామ్ ప్రతాప్"!

"అయామ్ కోటిరెడ్డి!"

పేకాడుతున్న ఇద్దరూ పరిచయం చేసుకున్నారుఫ

"నా పేరు మాధవరావు!" జగదీష్ పక్కనున్న వ్యక్తి చెప్పాడు! అందరూ ఆమె వైపు చూశారు.

"శ్రావణి!" నవ్వుతూ చెప్పింది.

"ఓః! ఇక ఫామిలీ గురించి కొద్దిగా చెప్పుకుందాము. నాకు ఒక కొడుకు. సిక్స్‌క్లాస్ చదువుతున్నాడు" చెప్పారు జగదీష్.

"అరె! మీకు అంత పెద్ద కొడుకున్నాడా" ఆశ్చర్యపడింది శ్రావణి.

"అదో పెద్ద కథ లెండి. మా బామ్మ తనని పైనెవరో పిలుస్తున్నారని, ఇంటర్ కాగానే పెళ్ళి చేయించేసింది. పెద్దలేమో శోభనం చదువయి పోయేవరకూ పోస్ట్‌పోన్



చేస్తామనుకున్నారు. కానీ బామ్మ కోరిక పెళ్ళి మాత్రం కాదట. మనవణ్ణే మాడాల ట. మా తాత మనవడిగా పుడతాడని ఆవిడ నమ్మకం. దగ్గరుండి మరీ గదిలోకి పంపించింది మా అమ్మే సలహాలిచ్చి. దాంతో చదువాగిపోయింది. బిజినెస్ చేస్తున్నాను'' విచారంగా ముఖం పెట్టాడు జగదీష్.

అంతా ఫక్కుమన్నారు హాయిగా!

"ఇంతకీ మనవణ్ణి చూసిందా మీ బామ్మ?" కుతూహలంగా అడిగింది శ్రావణి.

"ఇప్పటికీ నిక్షేపంగా వుంది. ఆ మనవడి పెళ్ళి చూడాలని, వాడికీ శోభనం చేయించాలని..."

ఈసారి గట్టిగా నవ్వారంతా!

"నాకిప్పుడప్పుడే పిల్లలొద్దు. నేను లెక్చరర్‌ని" ప్రతాప్ అన్నాడు.

"నాకు నలుగురు కూతుర్లు. కొడుకు కోసం ట్రై చేస్తున్నాము". ఫెర్టిలైజర్ షాప్ వుంది. కోటిరెడ్డి చెప్పాడు.

"మా ఆయన ఇంజనీరు. ఇద్దరు చిన్న అమ్మాయిలు. ఒక బాబు. అమ్మాయిలు కాన్వెంట్‌లో చదువుతున్నారు" చెప్పింది శ్రావణి పక్కనున్న బాబుమీద చేయి వేస్తూ.

"నాకొక కూతురు. పేరు పల్లవి. ఫస్ట్‌క్లాస్ చదువుతోంది" వివరిగా చెప్పాడు మాధవరావు.

జగదీష్ వెంటనే "ఓకే ఇప్పుడు మనం ప్రతి ఒక్కరం ఒక్కో విషయం చెప్పాలి. అది మీ పర్సనల్ లైఫ్‌కి సంబంధించినది" అని ఆగి, అందరివైపు చూశాడు. అందరిలోనూ ఉత్సుకత కనిపించగానే చెప్పడం సాగించాడు. "ఇక్కడున్న మనందరి వయసు దాదాపు ముప్పైకి అటూ, ఇటూ వుంటుంది. ఈ ముప్పై ఏళ్ళలో, ముఖ్యంగా మీ కాలేజీ లైఫ్‌లో ఎన్నో సంఘటనలు జరిగి వుంటాయి. అందులో దాదాపు గుర్తుండిపోయే విషయాలన్నీ రొమాన్సు విషయాలే. సో మీ కాలేజీ లైఫ్‌లో జరిగిపోయిన సంఘటనల్లో మీరు మరచిపోలేనిది, మధురమైన జ్ఞాపకంగా మిగిలిపోయిన సంఘటన చెప్పాలి. మొహమాటపడకుండా క్లోజ్ ఫ్రెండ్స్‌కి చెప్పినట్లు చెప్పాలి".

కాస్సేపాగి అంతా 'ఓకే' అన్నారు.

ఒక నిమిషం గడచిపోయింది. ఎవరూ ఏమీ మాట్లాడలేదు. ఎవరు చెప్పాలి ముందు?

"మీరు చెప్పండి. వున్నది మీరొక్కరే లేడీ కాబట్టి" కోటిరెడ్డి అన్నారు.

"ఇది అన్యాయం. ముగ్గురు మగాళ్ళుండి నన్ను చెప్పమనడం. లేడీస్ ఇబ్బంది పడతారు కాబట్టి ముందు మీరు చెప్పండి" ఏ ఇబ్బందీ లేకుండా అంది.

"అసలీ టాపిక్ తెచ్చింది మీరు. కాబట్టి మీరు చెప్పండి ముందు" జగదీష్ వైపు చూస్తూ అన్నాడు మాధవరావు.

"ఊహూ. ఈ టాపిక్ తెచ్చి క్లైమేట్ ఉల్లాసంగా మార్చిన వాణ్ణి. నాకు కన్సెషన్ ఇవ్వాలి. అలా కాదు గానీ ఇంతవరకూ ఇక్కడ బోర్‌గా ఫీలవ్వనిది కోటిరెడ్డిగారు. ప్రతాప్ గారు. ఎందుకంటే వాళ్ళిద్దరూ పేకాడుతూ వున్నారు కాబట్టి. మీ ఇద్దరిలో ఎవరికి లాభం వచ్చిందో వాళ్ళు ముందు చెప్పాలి" ఇద్దరి వైపు చూస్తూ అన్నారు జగదీష్.

శ్రావణి, మాధవరావు 'అంతేనంటా' తలూపారు.

ఇక కోటిరెడ్డికి చెప్పక తప్పలేదు.

కాస్సేపలా కిటికీ వెంబడి బయటకు చూశాడు. తిరిగి కళ్ళు మూసుకుని

అర నిమిషం తర్వాత చెప్పబోతున్నట్టు అలర్ట్ అయ్యాడు.

అంతా వినడానికి కాస్త ముందుకు వంగారు.

* * *

"నేను ఇంటర్ చదువుతున్న రోజులవి.

అందరూ ఈవెనింగ్ టైమ్స్‌లో ట్యూషన్‌కి వెళ్ళే వాళ్ళము. అక్కడికి అమ్మాయిలు కూడా వచ్చేవారు. వసంత అంటే నాకెంతో ఇష్టం. ఆ అమ్మాయి ఎప్పుడూ ఒకే ప్లేస్‌లో కూర్చొనేది. నేను అందరికంటే ముందుగా వెళ్ళి ఆ అమ్మాయికి ఎదురుగా కూర్చునే వాణ్ణి. నేను పుస్తకాన్ని అడ్డు పెట్టుకుని ఒక కన్ను ఆ అమ్మాయివైపే వేసి వుంచే వాణ్ణి. వసంత కూడా అలాగే చేసేది.

ఒక రోజు ...

కాస్సేపాగి పోయాడు కోటిరెడ్డి.

"ఊ! తర్వాత" మాధవరావులో ఎక్సయిట్‌మెంట్.

కోటిరెడ్డిలో ఉత్సాహం అధికమయింది.

"ఆ రోజు వసంత లేచి బయట వెళ్ళబోయింది. సరిగ్గా వసంత తలుపు దగ్గరకు వెళ్ళగానే కరెంట్‌పోయింది. సెకన్లలోనే నేను ఆలోచించుకోవడం ప్రింగ్‌లా లేచి తలుపు దగ్గరకెళ్ళడం జరిగిపోయింది. వసంతను గట్టిగా కౌగిలించుకుని "వసంతా! ఐ లవ్ యూ" అంటూ ముఖమంతా ముద్దులు పెట్టేశాను.

వసంత కంగారు పడి వణికి పోసాగింది.

ఆమె విడిపించుకోవడం కరెంట్ రావడం వెంట వెంటనే జరిగిపోయాయి.

తర్వాత కొన్ని రోజులకు నేనూ, వసంతా క్లోజ్ అయ్యాము. ఆ తర్వాత వసంత పెళ్ళయి పోయింది.

ఎప్పుడు కరెంట్ పోయినా నాకీ సంఘటన గుర్తుకొస్తుంది.

"వండర్‌ఫుల్‌గా వుంది" మెచ్చుకున్నాడు జగదీష్.

"ఇప్పుడిక నువ్వు చెప్పరా ప్రతాప్ నీ మధురమైన సంఘటన"ఫ ప్రతాప్‌వైపు చూస్తూ నవ్వాడు కోటిరెడ్డి.

ప్రతాప్ విన్నగా దగ్గాడు చెప్పబోతున్నట్టు.

* * *

ప్రతాప్ చెప్పిన సంఘటన:

"నేను డిగ్రీ చదువుతున్న రోజులవి.

మాకు పెద్ద లైబ్రరీ వుంది. మామూలుగా ఈవినింగ్ ఫైవ్ థర్టీకి క్లోజ్ చేసేస్తారు. ఆ తర్వాత, ఎవరైనా చదువుకుంటూవుంటే ఎనిమిది వరకు చదువుకోవచ్చు. ఒక కుర్రాణ్ణి తాళం వేయడానికి వుంచి టైమ్ అయిపోగానే లైబ్రేరియన్ మాత్రం వెళ్ళిపోతాడు.

ఒక రోజు మా క్లాస్‌మేట్ నీరజా రాణి లైబ్రరీలో చదువుకుంటోంది. ఆమె కెదురుగా నేను కూర్చుని చదువు కుంటున్నాను. ఆరవుతుండగా అంతా ఒక్కొక్కరే వెళ్ళిపోతున్నారు.

నీరజా రాణి సీరియస్‌గా చదువుతోంది. ఆమెకి బయటి ప్రపంచమే గుర్తున్నట్టు లేదు. ఆరుంపావుకు లైబ్రరీలో నేనూ,

నీరజ ఇద్దరం మాత్రమే మిగిలాము. నేను లేచి బయటికొచ్చాను.

నీరజ వైపు చూస్తే ఆమెకు టైమ్ గుర్తు లేదనిపించింది. లీనమైపోయి చదువుకుంటోంది. మెట్ల మీద కూర్చుని తాళం వేసే కుర్రాడు రాళ్ళు విసురుకుంటున్నాడు.

వెంటనే నాకో అయిడియా తట్టింది. భయం కూడా కలిగింది. కానీ ఇటువంటి ఛాన్స్ మళ్ళీ జీవితంలో రాదనిపించింది.

ధైర్యంగా కుర్రాడి దగ్గరకెళ్ళి "ఎవరూ లేరు. కిటికీ తలుపులు వేసేశాను. తాళం వేసుకుని పో"మ్మని చెప్పాను.

లోపల నేనూ, నీరజా రాణీ గొప్ప ఎగ్జయిటింగ్‌గా వుంది.

మరి కొద్దిసేపటికే లైట్లారిపోయాయి. ఫాన్లు నిలిచిపోయాయి. వాడు మెయిన్ స్విచ్ ఆఫ్ చేసి వెళ్ళిపోయాడు.

మరుక్షణంలో ఆ చివర్న కూర్చున్న నీరజ అరిచింది.

నేనూ అరిచాను వెంటనే.

"ఎవరూ" అంటోంది నీరజ.

ఆమె గొంతు వణుకుతోంది.

"ఎవరూ" నీరజగారా?" అంటూ పిలిచాను.

పరుగెత్తు తున్నట్టుగా వచ్చింది కిటికీ దగ్గరకు.

అప్పటికే చమటపట్టి ఆయాస పడుతోంది.

నేను వెళ్ళి తలుపు లాగాను.

"ఓ గాడ్! వాడు చూసుకోకుండా తాళం వేసుకుని వెళ్ళిపోయాడు".

నీరజ అదిరి పడింది. భయంగా నా వైపు చూసింది.

"మీరేం భయపడకండి. ఎవ్వరూ ఈ కిటికీ వైపు రాకపోతే ఇక్కడే శివరాత్రి చేయడానికి మెంటల్‌గా ప్రిపేర్ అవ్వండి"

నీరజ పెదాలు అదరడం అస్పష్టంగా కనిపిస్తోంది. కసుక్కున కొరికేయాలనిపించింది. ధైర్యం చాలలేదు.

అరగంటకు పరిస్థితి సర్దుకుంది.

నీరజ నిద్ర రావడంతో తూలి క్రింది పడబోయింది. గబుక్కున పట్టుకున్నాను. కూడని చోట!! వెంటనే వదిలి పెట్టేశాను.

కానీ వదిలి పెట్టే క్షణంలో నాలో కలిగిన ఫీలింగ్ నేనెప్పటికీ మరచిపోలేను.

చెప్పడం ఆపాడు.

ఎవరూ కామెంట్ చేయలేదు.

"ఇది వినడానికి సినిమాలోలాగా అనిపించినా నా జీవితంలో అద్భుతమైన రాత్రి అది."

"ఓహ్! నిజంగా గొప్ప అనుభవమది". తనకటువంటి ఛాన్స్ రాలేదే అన్న భావం ధ్వనించింది జగదీష్ కంఠంలో.

ఇంకా నమ్మకం కలిగినట్లు చూసింది శ్రావణి.

"ఇక నేను చెప్తాను" అన్నాడు జగదీష్.

* * *

జగదీష్ చెప్పిన సంఘటన:

"అది డిసెంబర్ లాస్ట్!

అర్ధరాత్రి పన్నెండు దాటి అరగంట అయింది.

నేనూ మా ఫ్రెండ్స్ బార్ నుండి

బయటపడ్డాము. కంట్రోలులోనే వున్నాము.

కనిపించిన ప్రతీ ఒక్కరిని విష్ చేస్తూ రోడ్డులో గంతులు వేయసాగాము.

రెండు మూడు చోట్ల టేప్ రికార్డర్‌లు ంటే ఆగి డాన్స్ చేశాము కాస్సేపు. ఒంటి గంటవుతోంది. ఏదో సినిమా వదిలారు.

అమ్మాయిలకి 'విషెష్' చెప్దామని గుంపులో కలిశాము.

నేను నలుగురమ్మాయిలకు చెప్పాను. షేక్ హేండ్ ఇవ్వబోతే చేతులెవరూ కలపలేదు. ఇద్దరు మాత్రం 'థాంక్స్! సేవ్ః టూ యూ!' అన్నారు. మిగతా ఇద్దరూ మూతి ముడుచుకుని వెళ్ళిపోయారు. మందు వాసన వచ్చి వుంటుందేమో.

కాస్సేపటికి రోడ్డు పల్చబడిపోయింది.

మాకు ఒళ్ళు తూలుతోంది.

వచ్చే పోయే వాహనాలని ఆపడం 'హేపీ న్యూ యియర్' అంటూ వాళ్ళ వాహనాల మీద పడటం.

ఇంతలో...

కారొకటి వస్తూ కనిపించింది.

ముందుగా నేను పరుగెత్తు కెళ్ళి కారాపాను.

"విష్ యు... హేపీ" అంటుండగానే డోర్ తీసుకుని దిగిందామె. వయసు పాతిక వుంటుంది. ఆమే డ్రైవ్ చేస్తోంది. కార్లో ఎవరూ లేరు. నా కాలర్ పట్టుకుంది.

నేనేదో అనేంతలో "హేపీ న్యూ యియర్" అనేసి నన్ను ముద్దు పెట్టుకుంది. వెంటనే నా చొక్కా విసురుగా వదిలేసి కారెక్కి వెళ్ళిపోయింది. మా ఫ్రెండ్స్ అరుస్తున్నారు.

అంతే!

అసలే తాగి వున్నాను. తూలి పడ్డాను కింద.

నా జీవితంలో అదే మొదటి ముద్దు.

విన్నాక మాధవరావు అన్నాడు "డిసెంబర్ థర్టీ ఫస్టన నా జీవితంలోనూ ఒక సంఘటన జరిగింది. జీవితాంతం

## ఇద్దరు!



సుబ్బారావుతో అన్నాడా ఆసామి.

"ఈ రోజుల్లో ఇద్దరు పిల్లలు చాలు...!"

"అవునుసార్! అందుకే నా మొదటావిడికి, రెండో ఆవిడకి ఇద్దరిద్దరు పిల్లలు పుట్టగానే ఆపరేషన్ చేయించేశాను!"

–సాయిగంగాధర్ చామర్తి (విజయవాడ)

గుర్తుండి పోయేది. ఇంతకీ మీది ఏ ఇయర్‌లో జరిగింది.''

''ఎనభై మూడవ సంవత్సరం. ఎనభై మూడవ సంవత్సరం డైరీ చివరన పెదవుల బొమ్మ వేసి లిప్‌స్టిక్‌తో ఎర్రగా దిద్ది వున్నాను కూడా. నేను జీవితాంతం మరచిపోలేని డేట్ అది'' జగదీష్ కంఠంలో తన్మయత్వం.

''బ్యూటిఫుల్ ఇన్సిడెంట్'' మెచ్చుకుంది శ్రావణి.

''ఇక మీరు చెప్పండి'' అన్నాడు మాధవ రావు.

''నేనా! నాకు అంత మధురమైన సంఘటనలేవీ లేవండి''

''మీరు కండిషన్ తప్పుతున్నారు. త్వరగా చెప్పెయ్యాలి'' జగదీష్ తొందర చేశాడు.

''తప్పదంటారా?''

''తప్పదు'' నల్గురూ ఒకేసారన్నారు.

''సరే!''

* * *

శ్రావణి చెప్పిన సంఘటన...

''మాకు ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. నేను బాగానే చదివే దాన్ని. ఫస్ట్‌క్లాస్ తప్పకుండా వస్తుందన్న ధీమాతోనే వున్నాను.

నాకైతే కాపీ కొట్టే అలవాటు లేదుగానీ, మా కాలేజీలో విపరీతంగా కాపీకొడతారు. కానీ ఒకబ్బాయి నేను వద్దన్నా నాకు కిటికీలోంచి చీటీలు అందించేవాడు. నాకు మాసి రాయాలన్నా భయం! అయినా ఒకసారి దాన్ని విప్పిచూసే దాన్ని. ఆ మాటర్ నాకు వచ్చివున్నదే అయ్యుండేది. వెంటనే తిరిగి బయటకు విసిరేసే దాన్ని.

చివరి రోజు.

అప్పటికే రాయడం పూర్తిచేశాను. ఇంకా పదిహేను నిమిషాలు టైం వుంది. ఇంతలో ఆ అబ్బాయి వచ్చి కిటికీ దగ్గర నిలబడి ''చీటి తీసుకో''మన్నాడు. ప్రతీ రోజులా విసుగు రాలేదు. చివరిరోజు అందులోనూ పరీక్షలు బాగా రాసివున్నాను.

''నో థాంక్స్!'' రాయడం అయిపోయింది'' నవ్వుతూ అన్నాను.

''అయినా ఇది తీసుకోండి. చదవడం మరిచిపోవద్దు. ప్లీజ్'' అని చీటీ కిటికీలో వుంచేసి వెళ్ళిపోయాడు.

నాకేం అర్థం కాలేదు ముందు.

చీటీ తీసుకుని దాచుకున్నాను. వెంటనే పేపర్ ఇచ్చేసి బయటకొచ్చేశాను. అది ప్రేమలేఖ! నాకు వచ్చిన మొదటి ప్రేమలేఖ!!

''మై డియర్ శ్రావణీ''

నా కలల రాణీ!

నీకు మంచి మార్కులు వచ్చి నీ కళ్ళల్లో వెలుగు చూడాలనే నా ప్రయత్నము. అర్థం చేసుకుంటావు కదా నా హృదయాన్ని!! నీకు అందించే కాపీల కోసమే కొత్త పుస్తకాలు కొన్నాను. చింపడానికి. నేను నీ కోసం ఎంత కష్టపడుతున్నానో ఒక్కసారి అర్థం చేసుకో చాలు... నీ రాజు''

ఇప్పటికీ దాన్నలాగే దాచుకున్నాను. తలుచుకున్నప్పుడల్లా నవ్వొస్తుంది.

కొన్నిసార్లు నేనూ, మా ఆయన కలిసి దాన్ని చదువుకుని, నవ్వుకుంటాము.

నవ్వడానికైతే అంతా నవ్వారు కానీ...

వాళ్ళ ముఖాల్లో థ్రిల్ కనిపించలేదు.

శ్రావణి మాత్రం లోపలే నవ్వు దాచుకుంది.

* * *

అందరూ తనవైపు చూడగానే మాధవరావు అన్నాడు "నేను ఇప్పుడు ఏ సంఘటనా చెప్పడం లేదు".

ముఖం వికారంగా పెట్టారందరూ!

"అంటే ? ఏ సంఘటనలూ నా జీవితంలో జరగలేదని కాదు. నా జ్ఞాపకాల పొరల్లోంచి, మధురమైన దాన్ని అచ్చం మీలాగే చెప్పేసి మన రైలు ప్రయాణంలోని ఈ మధురమైన క్షణాలకు ఫుల్‌స్టాప్ పెట్టయ్యొచ్చు.

కానీ అలా చేయడం కంటే...

ఇప్పటి వరకూ సాగిన ఈ ప్రోగ్రాంని మీరూహించని బ్రహ్మాండమయిన మలుపు తిప్పాలని అనుకుంటున్నాను.

మిగతా నల్గురి కళ్ళూ ఆశ్చర్యంతో, ఆతృతతో వెడల్పయ్యాయి. శ్రావణి ఎగ్జయిటింగ్‌గా ఫీలవుతోంది.

ఏం చెయ్యబోతున్నాడితను?

నిశ్శబ్దం అలముకుందక్కడ. అంతా మాధవరావువైపే చూస్తున్నారు. ఊపిరి బిగబట్టి.

గట్టిగా ఊపిరి పీల్చి వదిలాడు మాధవరావు.

"మీరు నల్గురు చెప్పిన మధురమైన సంఘటనలు నిజమా? కాదా? అన్నది నేను చెప్పబోతున్నాను".

'వ్యాట్!'

నల్గురూ ఒకేసారి అరిచారు.

"అంటే మీ రంటున్నది ఏం గొప్పగా వుంటుందని అబద్ధాలు చెప్పామని" కోటిరెడ్డి కాస్త గట్టిగానే అన్నాడు. కోపం చోటు చేసుకుంటోందతని కంఠంలో.

"వాడ్డ్యా యూ మీన్ సర్!"

## జుట్టు కత్తిరిస్తే!



మన జుట్టు, గోళ్ళు కెరటిన్ అనే సబ్‌స్టెన్స్‌తో తయారు చేయబడతాయి. శరీరంలోపల జుట్టు తాలూకు వేళ్ళు ఉంటాయి. లోపల సెల్స్ డివైడ్ అయ్యి ఉంటాయి. జుట్టు లోపలి సెల్స్ కదిలితే వచ్చిపోతాయి.

మనం చూసే జుట్టు డెడ్ సెల్స్‌తో తయారై ఉంటుంది. కనక అది కత్తిరిస్తే మనకి నొప్పి కలగదు. కానీ వేళ్ళు కదిలేలాగ లాగినా పీకినా నొప్పిగా ఉంటుంది. అందుకే జుట్టు కత్తిరిస్తే నెప్పిగా ఉండదు.?

—శారవి

శాంతంగానే అన్నా, వాడిగా అన్నాడు ప్రతాప్!.

"మీరిలా అనడం బాగాలేదు" జగదీష్ నొచ్చుకున్నాడు.

శ్రావణి ఏం మాట్లాడలేదు.

"డియర్ ఫ్రెండ్స్! నేనలా అంటే మీకు కోపం రావడం సహజమే! నన్ను కాస్సేపు మాట్లాడనివ్వండి. నేను మాట్లాడటం పూర్తిగా ఆపేసేవరకూ మీరు అడ్డు రాకూడదు. సరేనా?"

అంతా కామ్ అయిపోయారు.

"సరే. చెప్పండి" కూల్‌గానే అన్నాడు కోటిరెడ్డి. అంతా సమ్మతమే నన్నట్టు తలూపారు. మాధవరావు మరోసారి గట్టిగా గాలిపీల్చుకున్నాడు.

* * *

మాధవరావు విషయం చెప్పడం ప్రారంభించాడు.

"మీరు చెప్పిన వరుసక్రమంలోనే ఒక్కొక్కరి గురించి చెప్తాను. మొదట చెప్పింది కోటిరెడ్డిగారనుకుంటాను. ఆయన చెప్పిన దాంట్లో అసలుది అబద్ధమే".

"ఏమిటిది! అసలు మీరెందుకిలా మాట్లాడుతున్నారో నాకు అర్థం కావడంలేదు" మధ్యలోనే అడ్డు తగిలాడు కోటిరెడ్డి.

"ప్లీజ్! నన్ను మాట్లాడనివ్వండి. నేను ముందే చెప్పాను. నల్గురి గురించి చెప్పిన తర్వాతనే మీరు మాట్లాడాలని".

వెనక్కి అనుకుని కూర్చున్నాడు కోటిరెడ్డి.

"ట్యూషన్‌లో వసంత వున్న మాట నిజమే! ఆమె కెదురుగా కోటిరెడ్డిగారు కూర్చునే మాటా నిజమే!

ఆ రోజు కరెంట్ పోయింది.

ఇంతలో కోటిరెడ్డిగారు గుమ్మం దగ్గరికెళ్ళి "వసంతా! ఐ లవ్ యూ" అంటూ ముద్దు పెట్టుకున్నారు.

కరెంట్ వచ్చింది. చూస్తే...

ట్యూషన్ మాస్టారి భార్య వసంత మాలక్ష్మి.

ఆవేశంలో కోటిరెడ్డిగారు తననుకున్న పని చేసేశారు.

వసంత మాలక్ష్మి కోటిరెడ్డిగారి చెంపని చెళ్ళు మనిపించడం వెంటనే జరిగిపోయిన కార్యక్రమం.

స్టూడెంట్ వసంత చికటై పోగానే భయపడి బయటకి పరుగెత్తి పోవటంతో అప్పుడే లోపలకి వస్తున్న వసంత మాలక్ష్మి గుమ్మంలో ఆగిపోయింది.

దాంతో కోటిరెడ్డిగారు ట్యూషన్ మానుకోవాల్సి వచ్చింది. కానీ కథ అక్కడితో ఆగిపోలేదు.

"వసంతా ఐ లవ్యూ" అని క్లాస్‌మేట్ వసంతను అన్నప్పటికీ అది వసంత మాలక్ష్మికి కూడా సరిపోవడంతో తర్వాత కోటిరెడ్డిగారిని కాలేజీలో ఆట పట్టిస్తూంటే నరకం అనుభవించాడనుకోండి!"

కోటిరెడ్డి సిగ్గుపడటం కంటే ఎక్కువగా ఆశ్చర్యపడుతున్నాడు. ఏదో అనబోయేంతలో మాట్లాడ వద్దన్నట్టు చెయి చూపించి చెప్పసాగేడు.

"ఇక రెండో సంఘటన ప్రతాప్‌గారిది. ప్రతాప్‌గారు చెప్పింది పూర్తిగా అబద్ధం".

కోటిరెడ్డి, ప్రతాప్‌లు ఒకరి

"ఒకరి ముఖాలొకరు ఆశ్చర్యంగా చూసుకున్నారు.

"అసలు లైబ్రరీలో ఐదు గంటల తర్వాత ఒక్క నిమిషం కూడా అమ్మాయిలు వుండరు. మామూలుగానే చాలా తక్కువ మంది వస్తారు.

కాకపోతే ఆ సంఘటన మాత్రం జరిగింది. కానీ ప్రతాప్ గారన్నట్టు పుస్తకంలో పూర్తిగా లీనమై చదువుతోంది నీరజారాణి కాదు ప్రతాప్‌గారే!

అందరూ చీకటి పడేకొద్దీ వెళ్ళిపోయారు.

తాళం వేసేముందు ఆ కుర్రాడు చూసివున్నా పుస్తకాల మధ్య కనిపించి వుండడు. వాడు బయట గేటు పక్కనున్న మెయిన్ స్విచ్ ఆఫ్ చేయగానే చీకటైపోయింది.

ప్రతాప్‌గారి గుండె జల్లుమంది.

పరుగెత్తుకెళ్ళి చూస్తే మూసుకున్న తలుపు వెక్కిరిస్తూ

అప్పుడు ప్రతాప్‌గారి పరిస్థితి భయంగా మారింది.

ఉన్నట్టుండి వీచే గాలికి భద్రంగా లేని కిటికీ రెక్కలు కొట్టుకుంటాయి. రాత్రవుతున్న కొద్దీ వెనుక వున్న బయట స్థలంలో గాలికి లేచిన దుమ్ము ఏవేవో ఆకారాల్లో కనిపిస్తూంటే ఇంకొంచెం దూరంలో వున్న సమాధుల దగ్గర కుక్కల అరుపులు వికృతంగా!

అప్పుడప్పుడూ ఎలుకలు, పురుగులు లైబ్రరీలోని పుస్తకాల మధ్య చేసే శబ్దాలు!

తెల్లారి చూస్తే నేలమీద పడి వున్నారు ప్రతాప్‌గారు.


నిద్రలేపితే ఒకటే అదురు.

దెబ్బతో వారం రోజులు జ్వరంతో మంచం పట్టారు. కదిలిస్తే కలవరింతలు.

అదీ అసలు కథ.

శ్రావణికి నవ్వు వస్తుంటే కొంగు అడ్డు పెట్టుకుంది.

"ఇవన్నీ మీకెలా తెలుసు" జగదీష్



అన్నారు. శ్రావణి కూడా ఆశ్చర్యంతో తలమునకలవుతోంది.

కోటిరెడ్డికీ, ప్రతాప్‌లకు ఆ మాత్రం అడగడానికి కూడా ఆశ్చర్యంలోంచి మాట రావడం లేదు. ఎప్పుడూ చూసినట్టు లేదితని ముఖం. ఎలా తెలుసవన్నీ. ఇతనికి మానవాతీత శక్తులేమీ లేవు కదా! ఒక్క క్షణం భయం కూడా వేసిందిద్దరికీ.

వాళ్ళ ఆశ్చర్యంతో తనకు సంబంధం లేనట్లు, చెప్పడానికి ఉద్యుక్తుడవుతూ జగదీష్ వైపు చూశాడు.

"మీరు చెప్పినదాంట్లోనూ అసలుది అబద్ధమే అనిపిస్తోంది."

"అనిపించడమేమిటి? మీరు ఎలా చెప్ప గలరు?" లోపల భయంగానే వుంది జగదీష్ కి.

"మీ అబ్బాయి సిక్స్త్ క్లాస్ చదువుతున్న ట్లు చెప్పారు. సిక్స్త్ క్లాస్ చదివే విద్యార్థికి కనీసం పది సంవత్సరాలయినా ఖచ్చితంగా వుంటాయి. మీకు పెళ్ళయిన సంవత్సరాని కి పుట్టివున్నా, మీ పెళ్ళి ఖచ్చితంగా ఎనభై ఒకటి లేదా అంతకు ముందు సంవత్సరాల్లో నే జరిగి వుంటుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ మీ పెళ్ళి ఎనభై మూడు డిసెంబర్ తర్వాత జరిగే అవకాశమే లేదు.

అలాంటప్పుడు ఎనభై మూడో సంవత్స రపు చివర్లో ఆమె కారు దిగిపెట్టిన ముద్దు మొదటి ముద్దు ఎలా అవుతుంది.

నిజంగా ఆమె ముద్దు పెట్టే వుంటే అది పెళ్ళయిన తరువాతనే జరిగి వుంటుంది. అలాంటప్పుడు అంతటి అందమైన అనుభ వానికి అబద్ధాన్ని అతికించే వారు కాదు మొదటి ముద్దని!

అందుకే మీరు చెప్పిన దాంట్లో అబద్ధం వుంది.

"ఎక్స్‌లెంట్ రీజన్" వప్పుట్లు చరిచా డు జగదీష్. తన విషయమే అది అని కూడా మరచిపోయి అసలు విషయం చెప్పసాగేడు.

"ఆ రోజు రాత్రి నేను కారు ఆపడం నిజమే. కానీ ఆమె కారు దిగలేదు. నేను విండోలోంచి ఆమె మొహానికి దగ్గరగా నా మొహం పెట్టేటప్పటికి 'ఈడియట్' అం టూ తట్టేసి వెళ్ళిపోయింది స్పీడుగా. వెనుకనుంచి నా ఫ్రెండ్స్ గోలచేస్తూ అరిచారు.

ఆమె ఎం.ఎల్.ఎ. కోడలు. ఏదో పార్టీకి వెళ్ళి వస్తోన్నట్టుంది. ఆమె అటునుంచటే పోలీస్ స్టేషన్ కెళ్ళింది.

మేమలా రోడ్లు సర్వే చేస్తుండగానే మమ్మల్ని లాక్కెళ్ళి స్టేషన్‌లో పడేశారు. పొద్దున్నే పోలీసులు చెప్పారు మాకు 'హేపీ న్యూ ఇయర్'.

అప్పట్నుంచి నా భార్య డిసెంబర్ థర్టీఫస్ట్ రాత్రి బయటికెళ్ళకుండా కాపలా కాస్తుంటుంది.

గలగల మంటూ నవ్వింది శ్రావణి.

కోటిరెడ్డి, ప్రతాప్‌లు కూడా నవ్వి వెంటనే అడిగారు.

"మేమీ టెన్షన్ భరించలేకుండా వున్నా ము. మీకెలా తెలుసు మా విషయాలన్నీ? మిమ్మల్ని చూసిన గుర్తులేదు".

"కొంచెం ఆగండి" అని శ్రావణిగారూ ఇక మీరే మిగిలారు అన్నాడు.

"ఊ! నా విషయం చెప్పండి" ఏం చెప్పాడా? అన్న ఉత్సుకత.

"మీరు చెప్పిందీ ఒక విధంగా అబద్ధమే అవుతుంది".

"పప్పులో కాలేశారు. కావాలంటే నేను ఇంటికెళ్ళగానే మీ నల్గురికీ ఆ లవ్ లెటర్ జెరాక్స్ కాపీలు పంపమన్నా పంపుతాను. కానీ నేను చెప్పింది అబద్ధం మాత్రం కాదు".

"మీరు ఇప్పుడే 'ప్రేమలేఖ' చూపింది నా మీరు చెప్పింది అబద్ధమే అవుతుందం టాను".

'అరె? ఈ మనిషికి పిచ్చా!' అన్నట్టు చూసింది.

"అసలు కండిషన్ ఏమిటి? చెప్పవలసిం ది మీరు మరచిపోలేని సంఘటన మాత్రమే కాదు. మీ కిష్టమైనది మధురమైనది. మీరు చెప్పింది గుర్తున్న 'సిల్లీ' విషయం కానీ మధురమైనది కాదుకదా!"

"ఓహ్! మీరు లాయర్‌లాగా మాట్లాడితే ఎలా?" అంది శ్రావణి.


"లేడీస్ సాధారణంగా తమ రొమాన్స్ బయటకు చెప్పుకోరు. అందులోనూ పెళ్ళయిన ఆడవాళ్ళు అదీ పరాయి మగాళ్ళ ఎదురుగా అటువంటి విషయాలు తమాషా కి చెప్పడానికి కూడా భయపడతారు.

మీరు అందంగా వున్నారు. కాలేజీలో మీ అందానికి ఖచ్చితంగా గుర్తింపు వుండి వుంటుంది. అలాంటి మీకు తీపి జ్ఞాపకాలు వుంటాయి మధురంగా మనసు పొరల్లో.

మీ మెడలో తాళి పడగానే, వాటికి మీరు తాళం వేసి వుంటారు.

రాత్రి మొగుడు చేసిన శృంగారాన్ని, పగలు అతనితో చెప్పడానికే సిగ్గుపడే స్త్రీలు పరాయి మగాడి ముందు మనసులో దాచుకు న్న రొమాన్సు ఎలా చెప్పగలరు?

అంతేకాదు మీరూ, మీ ఆయన కలిసి నవ్వుకునేవారు ఆ లెటర్ చూసి. ఆ విషయం మీరే చెప్పారు? భర్తతో చెప్పగలిగిన ది భార్యకు భద్రంగా దాచుకున్న



## స్ట్రిక్ట్!

స్టాఫ్‌కి మొదటిరోజునే వార్నింగ్ ఇస్తున్నాడు మేనేజర్.

నేను చాలా స్ట్రిక్ట్ ఆఫీసర్ని. పది నిమిషాలు లేటుగా వచ్చినా ఎవరినీ ఊరుకోను.

"మీరు ప్రతిరోజు ఇలా పదకొండు గంటలకి ఆఫీసుకి వస్తే! ఎవరూ లేటుగా రారు సార్!" నిదానంగా గొణిగాడు ఓ ఉద్యోగి.

-సాయిగంగాధర్ చామర్తి (విజయవాడ)

భావం అవుతుందా?

షా!

మీరు కండిషన్‌కి కట్టుబడి వుండలేదు. కాబట్టి మీరు చెప్పిందీ అబద్ధమే అవుతుంది

నిశ్శబ్దంగా చిరునవ్వు నవ్వింది శ్రావణి. 'నిజమే' మెల్లగా అంది.

మాధవరావు, కోటిరెడ్డి, ప్రతాప్‌ల వైపు తిరిగాడు.

''నేను మీ క్లాస్‌మేట్ 'మధు'ని''

కాస్సేపలా చూపులూ పైకి తిప్పి 'ఆ!' అన్నారిద్దరూ ఒకేసారి గట్టిగా! కానీ వాళ్ళ కళ్ళల్లో ఆశ్చర్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది! ఇప్పటి మాధవరావుకి, అప్పటి 'మధు'కి పోలికలే లేవు.

వాళ్ళ ఆశ్చర్యానికి సమాధానంగా చెప్ప సాగేడు మాధవరావు.

'ఒక రోజు'

నా భార్యకు చీరకొంగు స్టవ్ మీద పడి మంటలంటుకున్నాయి. నేనామెను రక్షించ టంలో లాగిన చీర నా మొహానికి చుట్టుకుం ది.

ముప్పాతిక భాగం మొహం కాలిపోయిం ది. అదృష్టం కొద్దీ 'కళ్ళు' పోలేదు. నా భార్యకు పెద్ద ప్రమాదమేమీ జరగలేదు.

వయమయిపోయాక నా రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి.

నా ముఖం ఇప్పుడెంత వికారంగా వుందో నాకు తెలుసు. అప్పటినుండే నాలో గిల్టీనెస్ ప్రారంభమయింది. ఇప్పటికీ నా భార్య నన్ను ప్రేమిస్తూనే వుంది. అది 'జాలి'యేమో అన్న అనుమానంతో కంపిం చిపోతూ వుంటాను.

కాలినప్పటి నుండీ మనుషుల్తో కలవడం, ముఖ్యంగా ఇంతకు ముందు పరిచయమున్న వాళ్ళతో కలవడం పూర్తిగా తగ్గించేశాను. వాళ్ళ సానుభతి మాటలు నేను భరించ లేను.

అందుకే...

కోటిరెడ్డి, ప్రతాప్‌లను క్లాస్‌మేట్స్‌గా గుర్తుపట్టినా బలవంతాన మాటలు కలపకుం డా ఆపుకున్నాను.

జగదీష్‌గారు తెచ్చిన 'టాపిక్' వలన, నన్ను నేను పరిచయం చేసుకోవాల్సి వచ్చిం ది.

అంతలో...

రైలు కూత వినిపించింది గమ్యాన్ని సూచిస్తూ.

నలుగురూ తమ సామాన్లు సర్దుకో సాగారు. కోటిరెడ్డి, ప్రతాప్‌లు సర్దుకుం టూనే, మాధవరావుతో మాట్లాడుతున్నా రు ఉత్సాహంగా.

రహదారి స్నేహం గమ్యం చేరేలోపల మరచిపోతారా? ఏమో?!

ఈ 'రైలు ప్రయాణం' మాత్రం ఐదుగురి మనసుల్లోనూ మరో జ్ఞాపకంగా చోటు చేసుకుంది.